# ఈ జన్మమిక దుర్లాభమురా

ఈ జన్మమిక దుర్లాభమురా
సాజన్మా సాకారా సద్గురుని గనరా
ఈ జన్మమిక దుర్లాభమురా

పంచాక్షరీ మంత్రం పఠనా చెయ్యన్నా
పఠనాజేసితె యముడూ పారిపోనన్నా
యముడూ పారీపోతే అంబ ఫలమిచ్చురన్నా
ఫలము పొందినవాడు పరమగురుడన్నా
ఈ జన్మమిక దుర్లాభమురా
సాజన్మా సాకారా సద్గురుని గనరా
ఈ జన్మమిక దుర్లాభమురా

మూడారు వాకిళ్ళు మూయవలెనన్నా
ముక్తివాకిట నిలచి తలుపుతీయన్నా
తలుపూదేస్తే అంబ తేజమిచ్చన్నా
తేజామందినవాడూ తానేగురుడోయన్నా

ఈ జన్మమిక దుర్లాభమురా
సాజన్మా సాకారా సద్గురుని గనరా
ఈ జన్మమిక దుర్లాభమురా

ఆరూపదులా మీద అంబ ఉందన్నా
అంబాతో దుర్గాంబ ఆటలాడునన్నా
ఆటలో నిజము దాగిఉందన్నా
నిజముతెలిసినవాడు హరిగురుడోయన్నా

ఈ జన్మమిక దుర్లాభమురా

సాజన్మా సాకారా సద్గురుని గనరా

ఈ జన్మమిక దుర్లాభమురా

నాశికములో దృష్టినడిపించుమన్నా

నడిపించి మరినీవు నమ్మియుండన్నా

నమ్మి నవరత్నాల పీఠమెక్కన్నా

పీఠమెక్కిన నిన్ను అంబ పిలుచునోయన్నా

పిలిచినంతనే నీవు నిలుచుమన్నా

నిలచినంత నీవె నిజగురుడోయన్నా

ఈ జన్మమిక దుర్లాభమురా

సాజన్మా సాకారా సద్గురుని గనరా

ఈ జన్మమిక దుర్లాభమురా